జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
శనివారం
16 05 2026
సంపుటి 1 సంచిక 173
పేజీలు : 04
PRGI No : TGTEL/25/A4195

విలేకరులు కావలెను

జ్వాల దశ నిజం.. నిర్భయంగా..

నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న జ్వాల దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ఆసక్తి గల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ | ఆర్.సీ. ఇన్చార్జులు | మండల రిపోర్టర్లు | క్రైమ్ రిపోర్టర్లు

7337 54 6647 (వాట్సాప్)



## సనత్ నగర్ టిమ్స్ ను సందర్శించిన కేటీఆర్

**దశ, హైదరాబాద్:** బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన 1000 పడకల సనత్ నగర్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లడుతూ హైదరాబాద్ నగర ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో టిమ్స్ హాస్పిటల్స్ ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. గతంలో గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన ఆధారమైతే, నేడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యాధునిక టిమ్స్ హాస్పిటల్స్ అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్లో ఎయిమ్స్ స్థాయి వైద్యం అందించేలా టిమ్స్ను ఆలోచించి రూపకల్పన చేశాం అని అన్నారు. సనత్నగర్ టిమ్స్ కోసం 22 ఎకరాల విస్తీర్ణాన్ని వినియోగించామని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్తో హాస్పిటల్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు పోటీగా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం టిమ్స్ను తీసుకువచ్చిందన్నారు. హైదరాబాద్లో సనత్నగర్, ఎల్బీనగర్, ఆల్వాల్ ప్రాంతాల్లో టిమ్స్ హాస్పిటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. వరంగల్లో 2000 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రిని, నిమ్స్ ఆసుపత్రిని కూడా భారీ స్థాయిలో విస్తరించామని చెప్పారు. సనత్నగర్ టిమ్స్లో మొత్తం మూడు బ్లాకులు

..మిగతా 4వ పేజీలో →



## తెలంగాణలో క్యాన్సర్ నియంత్రణకు 'క్యాన్సర్ అట్లాస్' కీలకం

### సీఎం రేవంత్ రెడ్డి

**దశ, హైదరాబాద్:** రాష్ట్రంలో క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి వెనుక ఉన్న కారణాలను విశ్లేషించేందుకు "క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ" ఎంతో ఉపయోగకరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధిపై ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుడు రూపొందించిన సమగ్ర నివేదికను జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో దామోదర్ రాజనరసింహ , చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. క్యాన్సర్పై సమగ్ర నివేదిక రూపొందించిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్న ప్రాంతాలను ఈ అట్లాస్ ద్వారా స్పష్టంగా గుర్తించి, ఆయా ప్రాంతాల్లో వ్యాధి వ్యాప్తికి దారితీస్తున్న కారణాలను అధ్యయనం చేయవచ్చని సీఎం తెలిపారు. నివేదికలోని డేటా ఆధారంగా అధిక ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. హైదరాబాద్కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు ఎక్కువగా ఉన్న ఇతర జిల్లాల్లో కూడా ప్రత్యేక క్యాన్సర్ ఆస్పత్రులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు

..మిగతా 4వ పేజీలో →

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

### కలెక్టర్ను కోరిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి

### రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన



**దశ, రంగారెడ్డి :** ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంపై జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలపై పలువురు రైతులు ఆయనకు ఫిర్యాదు చేయడంతో వెంటనే జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని 12 కొనుగోలు కేంద్రాల్లో సుమారు 70 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం నాలుగు వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నా అధికారులు సరైన స్పందన ఇవ్వడం లేదని పేర్కొన్నారు. గన్నీ బ్యాగులు రైతులకు అందుబాటులో లేకపోవడం, తేమ శాతం పేరుతో ఇబ్బందులు సృష్టించడం, హమాలీల కొరత వంటి కారణాలతో ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం అవుతున్నాయని మంచిరెడ్డి ఆరోపించారు. కొద్దిపాటి ధాన్యాన్ని కూడా కొనుగోలు కేంద్రాల నుంచి తరలించకుండా రైతులను ఇబ్బందులకు

..మిగతా 4వ పేజీలో →



## బ్రాండ్ పేరిట బరితెగింపు!

**అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు, ట్యూబ్లైట్ల సరఫరా పేరుతో రూ. లక్షల మోసం**

**బ్రాండెడ్ వస్తువుల ధరలు చూపించి నాసిరకం మోడళ్ల ను అంటగడుతూ..**

**10 లక్షల మేర చేతివాటం..**

4లో

**వేసవి సెలవులను అస్త్రంగా బినామీ టెండర్లతో ఐసీడీఎస్ కార్యాలయాన్నే అవినీతికి అడ్డాగా..**

### రోడ్డు పక్కన వాహనాలు పార్క్ చేస్తున్నారా..


## కొత్త రూల్స్‌తో బీకేర్‌ఫుల్



**దశ, హైదరాబాద్:** తెలంగాణలో వాహనాల పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమిస్తోంది. రోడ్లపై అడ్డగోలుగా వాహనాలు నిలపడం, రోజుల తరబడి వదిలేయడం వంటి చర్యలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ కొత్త పార్కింగ్ పాలసీ ముసాయిదాను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూపుదిద్దుకున్న ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, వాహనదారుల జేబుకు చిల్లు పడటమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వాహనాన్ని కోల్పోయే ప్రమాదం కూడా ఉంది.ఈ ముసాయిదాలోని నిబంధనల ప్రకారం ఇకపై ఎక్కడపడితే అక్కడ వాహనాన్ని పార్క్ చేస్తే కేవలం జరిమానాతో వదిలిపెట్టరు. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా, ఫుట్‌పాత్‌లపై, నో పార్కింగ్ జోన్లలో ఉన్న వాహనాలను అధికారులు వెంటనే టోయింగ్ చేసి స్వాధీనం చేసుకుంటారు. వాహన యజమాని తన బండిని తిరిగి పొందాలంటే టోయింగ్ ఛార్జీలు, వాహనాన్ని యార్డులో ఉంచినన్ని రోజులకు రోజువారీ పార్కింగ్ ఫీజు చెల్లించాలి. అంతేగాక ఆ వాహనంపై ఉన్న పెండింగ్ చలాన్లు, ఇతర జరిమానాలు మొత్తం చెల్లించిన తర్వాతే వాహనాన్ని అప్పగిస్తారు.ఈ కొత్త విధానంలో అత్యంత కీలకమైన అంశం వాహనాల వేలం. అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాన్ని నెల నుంచి 45 రోజుల్లోగా యజమాని క్లెయిమ్ చేసుకోకపోతే, ఆ వాహనాన్ని ప్రభుత్వపరం చేసి బహిరంగ వేలం వేసే అధికారం అధికారులకు ఉంటుంది. ఇలా స్వాధీనం చేసుకున్న వాహనాలను భద్రపరిచేందుకు పీపీపీ పద్ధతిలో ప్రత్యేక పార్కింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని కూడా రవాణా శాఖ ప్రతిపాదించింది.నిర్బంధించిన వాహనాలకు విధించే రోజువారీ పార్కింగ్ ఫీజులను కూడా ముసాయిదాలో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రాంతాలను బట్టి ఈ ఛార్జీలు మారతాయి. ద్విచక్ర వాహనానికి రోజుకు రూ.20 నుంచి రూ.30, ఆటోకు రూ.35 నుంచి రూ.50, కారుకు రూ.60 నుంచి రూ.80, బస్సు లేదా లారీకి రూ.200 నుంచి రూ.300 వరకు వసూలు చేయాలని ప్రతిపాదించారు. ఎవరైనా వాహనాలను రోడ్లపై వదిలేసి వెళితే గతంలో జరిమానా విధించేవారు.. ఇకపై అలా కాదు జరిమానాలతో పాటుగా వాహనాన్ని స్వాధీనం చేసుకుంటారు. టోయింగ్ ఛార్జీలను కూడా వాహన యజమాని చెల్లించాల్సి ఉంటుంది.. అంతేకాదు ఆ వాహనాన్ని పోలీసుల దగ్గర ఉంచిన అన్ని రోజులకు పార్కింగ్ ఫీజు కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ వాహనంపై ఏవైనా పెండింగ్ చలాన్లు ఉన్నా ఇతర డాక్యుమెంట్లకు సంబంధించి ఏవైనా జరిమానాలు ఉన్నా చెల్లించాల్సిందే. ఒకవేళ వాహన యజమాని నెల నుంచి 45 రోజుల్లో క్లెయిమ్ చేయకపోతే ఆ వాహనాన్ని వేలానికి పంపే అవకాశం ఉంటుంది. వాహనాలు ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిన సమయంలో, బ్రేక్‌డౌన్ అయిన సందర్భంలో.. ఫుట్‌పాత్‌లపై, నో పార్కింగ్ జోన్లలో వాహనాల్ని టోయింగ్ చేయాలని రవాణాశాఖ ముసాయిదాలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.ఈ వాహనాలు టోయింగ్, పార్కింగ్ ఫీజులకు సంబంధించి కూడా రవాణాశాఖ ఛార్జీలను ప్రతిపాదించింది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల వారీగా ఈ ఛార్జీలు వేర్వేరుగా ఉన్నాయి. ఈ వాణాలను పార్క్ చేసేందుకు కొత్తగా పీపీపీ (ప్రభుత్వ ప్రైవేట్) భాగస్వామ్యంలో పార్కింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు. ఈ వాహనాలకు నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలను బట్టి రోజువారి పార్కింగ్ ఫీజులు నిర్ణయించిన్లు తెలుస్తోంది. బైక్‌లకు రోజుకు

..మిగతా 4వ పేజీలో →

## అప్పుల పాలవుతున్న జీహెచ్ఎంసి




**రూ. 4,717 కోట్ల అప్పులను సర్కారు ఆదుకోవాలంటూ ప్రతిపాదనలు**



**దశ, హైదరాబాద్:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన జీహెచ్ఎంసీకి భరోసా కల్పించాల్సిన సర్కారు సంస్థ ఉనికిని ప్రశ్నార్థకం చేసింది. జీహెచ్ఎంసీని సైబరాబాద్ (సీఎంసీ), మల్కాజిగిరి (ఎంఎంసీ) గా విభజించిన సర్కారు..ఆస్తుల విభజన, అప్పులను సీజీజీ నేతృత్వంలో కమిటీ వేయగా.. దాదాపు రూ. 4,717 కోట్ల అప్పులను సర్కారు ఆదుకోవాలంటూ ప్రతిపాదనలు సమర్పించింది. ఈ నేపథ్యంలోనే అప్పులను టెకోవర్ చేసుకునేందుకు ససేమిరా అంటున్నది. ఓటీఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్) ద్వారా సర్దుబాటు చేసుకోవాలంటూ ఉచిత సలహా ఇవ్వడం విశేషం..కాగా బల్దియా చేసిన వేల కోట్ల అప్పులను నేరుగా టేకోవర్ చేసేందుకు సాంకేతిక ఇబ్బందులు ఉన్న దృష్ట్యా, పన్ను బకాయిల రూపంలో నిధులను సర్దుబాటు చేసి సంస్థను బలోపేతం చేయాలని నిర్ణయించింది.తెలంగాణ వార్తలు ప్రభుత్వ భవనాల నుంచి రావాల్సిన భారీ బకాయిలను వన్ టైమ్ సెటిల్ మెంట్ ద్వారా చెల్లించడం.. అప్పుల భారాన్ని తగ్గించాలని ఇటీవల కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. అయితే ఇప్పటి వరకు ఎ లాంటి అధికారిక జీవో వెలువడలేదు. ఈ తరుణంలోనే ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సిన ఆస్తి పన్నును ఓటీఎస్ ద్వారా సర్దుబాటు చేయడం ద్వారా మూడు కార్పొరేషన్లకు సుమారు రూ. 1,686 కోట్లు తక్షణమే అందుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు..మిగిలిన దాదాపు రూ.3వేల కోట్ల అప్పులు ఏడాది కాలంలో ఒక్క జీహెచ్ఎంసీతోనే ఎలా సాధ్యమవుతుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి జీహెచ్ఎంసీకి ఆరేండ్లుగా రావాల్సిన స్టాంపు డ్యూటీ రూ.3,030 కోట్లను గతేడాది జనవరి నెలలో రిలీజ్ చేసింది. మొత్తం రూ. 3,169 కోట్లు రావాల్సి ఉంది. ఇందులో స్టాంప్ డ్యూటీకి సంబంధించి రూ. 3030 కోట్లు, మ్యూటేషన్ ఫీజుల కింద రూ. 139 కోట్లు రావాల్సి ఉండగా, ఇందులో స్టాంప్ డ్యూటీ మొత్తాన్ని బల్ధి యా పర్సనల్ డిపాజిట్స్ (పీడీ) అకౌంట్‌లో జమ చేసింది. అయితే ఈ నిధులను రెవెన్యూ ఖర్చు కోసం మాత్రమే వినియోగించాలని నిబంధన పెట్టింది. డెవలప్‌మెంట్‌కు ఒకేసారి వాడుకునేందుకు వీలులేకపోవడం, ఉద్యోగుల జీతాలు, మెయింటనెన్స్ లోన్ల రీ పేమెంట్స్ కోసం వినియోగించారు. మొత్తంగా రూ. 1000 కోట్లను మాత్రమే వినియోగించుకున్నారు. ఇంకా నెలవారీగా ఈ నిధులను రెవెన్యూ ఖర్చులకు వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్న తరుణంలో, కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో తీసుకున్నట్లుగా సర్కారు బల్ధియా ఈ నిధులను వెనక్కి తీసుకున్న కోలుకోని షాక్‌కు గురి చేసింది. ఉన్న ఫళం గా రూ. 2వేల కోట్లకు పైగా లాగేసుకుని కనీసం ఆ ప్రస్తావన తీసుకురాకపోవడంపై తీవ్రంగా

..మిగతా 4వ పేజీలో →



## ఇంధన ధరల పెంపుపై ఎమ్మెల్యే నిరసన

**దశ, హైదరాబాద్:** డీజిల్, పెట్రోల్ ధరలను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎల్బీనగర్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆందోళన నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా

..మిగతా 4వ పేజీలో →